మహిమ న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక



ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. | సంపుటి : 02 | సంచిక : 218, | ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, | పేజిలు : 8 | వెల రూ. 2 | శనివారం -07 - నవంబర్ - 2026

Published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

పార్లమెంటుకు రండి చర్చిద్దాం.. రాహుల్‌కు అమిత్ షా సవాల్!

- పార్లమెంటులో చర్చకు రావాలని రాహుల్‌కు అమిత్ షా సవాల్
- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన
- ఎస్ఐఆర్ జరగక ముందు కూడా ఎన్నికల్లో ఓడిపోయారంటూ విమర్శ
- పార్లమెంటును అడ్డుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణ



ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసరడంపై మిగతా 2లో


మోదీ దేశద్రోహి.. ఐదు నిమిషాల్లో నిరూపిస్తా

- కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి బహిరంగంగా సవాలు విసిరారు.
- కేవలం ఐదు నిమిషాల్లోనే ప్రధానమంత్రి ఒక దేశద్రోహి అని నిరూపించగలనని తేల్చిచెప్పారు.
- "మోదీజీ.. అదానీకి చెందిన ఎన్డీటీవీ వేదికపైనే మనం చర్చిద్దాం రండి.



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీకి బహిరంగంగా సవాలు విసిరారు. కేవలం ఐదు నిమిషాల్లోనే ప్రధానమంత్రి ఒక దేశద్రోహి మిగతా 2లో

"సాయన్న పేరులోనే సాయముందిరా!".. పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి



- వైసీపీకి రాజీనామా చేసి, సొంత పార్టీ ఏర్పాటు చేస్తున్న విజయసాయిరెడ్డి
- నవంబరు 11న పార్టీ పేరు ప్రకటించనున్న వైనం
- సన్నాహక గీతంతో పార్టీ ఏర్పాటు ప్రక్రియ ముమ్మరం
- వైసీపీకి రాజీనామా చేసి సొంత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమైన రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి, తన పార్టీ విషయంలో కీలక అడుగు ముందుకేశారు.

వైసీపీకి రాజీనామా చేసి సొంత రాజకీయ పార్టీ ఏర్పాటుకు సిద్ధమైన రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి, తన పార్టీ విషయంలో కీలక అడుగు ముందుకేశారు. పార్టీ పేరును అధికారికంగా ప్రకటించక ముందే, మిగతా 2లో

- కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన.. అభివృద్ధి పనులపై ఫోకస్
- ఈ ఏడాది దీపావళి వేడుకలను 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పేరుతో వినూత్నంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది.
- ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగించి వారితో కలిసి పండుగ జరుపుకోవాలని సంకల్పించింది.
- ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొననున్నట్లు వెల్లడించారు.
- ఈ మేరకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.
- పేదల సొంతింటి కల సాకారమైన వేళ ఈ దీపావళి సందర్భంగా తాను ఇందిరమ్మ ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకోనున్నట్లు తెలిపారు.
- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కూడా ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

ఇందిరమ్మ ఇంటిలో రేవంత్ రెడ్డి

దీపావళి వేడుక

'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి'



ఈ ఏడాది దీపావళి వేడుకలను 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' పేరుతో వినూత్నంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారుల ఇళ్లలో దీపాలు వెలిగించి వారితో కలిసి పండుగ జరుపుకోవాలని సంకల్పించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. పేదల సొంతింటి కల సాకారమైన వేళ ఈ దీపావళి సందర్భంగా తాను ఇందిరమ్మ ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో కలిసి పండుగ జరుపుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కూడా ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనాలని కోరారు. మిగతా 2లో

ఓయూ బోధనేతర సిబ్బంది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి



- తెలంగాణ సమాజానికి గుండెకాయ వంటి చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న బోధనేతర సిబ్బంది తమ న్యాయమైన హక్కుల కోసం రోడ్డెక్కాల్సి రావడం అత్యంత బాధాకరమని, వారి న్యాయమైన డిమాండ్లకు భారతీయ జనతా పార్టీ పూర్తి సంఘీభావం ప్రకటిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు.
- ఓయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట ఓపీఎస్ అమలు, సర్వీసుల క్రమబద్ధీకరణ, హెల్త్ కేర్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లతో నిరసన తెలుపుతున్న నాన్ టీచింగ్, టెక్నికల్, టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ సిబ్బంది సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.


తెలంగాణ సమాజానికి గుండెకాయ వంటి చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న బోధనేతర సిబ్బంది తమ న్యాయమైన హక్కుల కోసం రోడ్డెక్కాల్సి రావడం అత్యంత బాధాకరమని, వారి న్యాయమైన డిమాండ్లకు భారతీయ జనతా పార్టీ పూర్తి సంఘీభావం ప్రకటిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఓయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట ఓపీఎస్ అమలు, సర్వీసుల క్రమబద్ధీకరణ, మిగతా 2లో

కొరియా గ్రామాల్లో ఒడిశా పోలీసుల వేధింపులు..

మంత్రి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం

ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో మళ్లీ ఉద్రిక్తత

- గిరిజనులపై దాడులు చేస్తే సహించబోమన్న మంత్రి సంధ్యారాణి
- సీఎం చంద్రబాబు కొరియాపై ప్రత్యేక దృష్టి సారించారని వెల్లడి
- కొరియా గ్రూప్ గ్రామాలలో ఒరిస్సా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు.
- కొరియా 29 గ్రామాల్లో ఒడిశా అధికారులు, పోలీసులు ఆగడాలు ఎక్కువైపోయాయన్నారు.



కొరియా గ్రూప్ గ్రామాలలో ఒరిస్సా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఓటేయటానికి వెళుతున్న గిరిజనులకు వేధింపులకు గురిచేస్తున్నారు. ఆంధ్రా - ఒరిస్సా సరిహద్దు సమస్య ఉన్న కొరియా గ్రామాలలో మంత్రి సంధ్యారాణి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మిగతా 2లో

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న



ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు

చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ

బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్

విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న

తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై మిగతా 2లో

"చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్‌గా మారిపోయింది"


ఇవి ఎలక్షన్లా?..సెలెక్షన్లా?

- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ప్రజాస్వామ్యాన్ని శకుని మాయ పాచికల్లా అధికార దుర్వినియోగంతో అపహాస్యం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని శకుని మాయ మిగతా 2లో

'ఇదే రాష్ట్రంలో మళ్లీ ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ జరుగుతాయి'



- ప్రస్తుతం అప్రజాస్వామికంలో ఉన్న ప్రజలు.. మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లే రోజులు దగ్గర్లోనే చూస్తారని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ స్పష్టం చేశారు.
- అరచేతిని అడ్డుపెట్టి ఎక్కువ కాలం సూర్యకాంతిని ఆపలేరనేది జగమెరిగిన సత్యమన్నారు వంశీ.

కృష్ణాజిల్లా: ప్రస్తుతం అప్రజాస్వామికంలో ఉన్న ప్రజలు.. మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లే రోజులు దగ్గర్లోనే చూస్తారని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ స్పష్టం చేశారు. అరచేతిని అడ్డుపెట్టి ఎక్కువ కాలం సూర్యకాంతిని ఆపలేరనేది జగమెరిగిన సత్యమన్నారు వంశీ. 2024 ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి మిగతా 2లో

- 94 శాతం స్ట్రైక్‌రేట్‌ను దాటాలి.. పరిషత్ ఎన్నికలకు సీఎం చంద్రబాబు కొత్త టార్గెట్
- పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలి
- పరిషత్ ఎన్నికల్లో కూటమి భారీ విజయానికి కృషి చేయాలన్న సీఎం చంద్రబాబు
- విభేదాలు పక్కనపెట్టి సమన్వయంతో పనిచేయాలని నేతలకు సూచన
- రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్
- ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు
- రాష్ట్రంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.
- ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను మించి, పరిషత్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు
- బుధవారం మూడు పార్టీల ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.
- స్థానిక స్థాయిలో ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

మున్సిపల్ ఫలితాలను మించిన

విజయం సాధించాలి

94 శాతం స్ట్రైక్‌రేట్‌ను దాటాలి..



రాష్ట్రంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలను మించి, మిగతా 2లో

రాప్తాడు బాధితురాలికి శస్త్రచికిత్స విజయవంతం



- రాప్తాడు ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.
- బాధితురాలికి వైద్యులు అందిస్తున్న చికిత్స సత్ఫలితాలను ఇస్తోందని, ఆమె ఆరోగ్య పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు.

పార్లమెంటుకు రండి చర్చిద్దాం.. రాహుల్‌కు అమిత్ షా సవాల్!

కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.హర్యానాలోని కర్నాల్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చర్చ కావాలంటే ఆయనకు లేఖ రాయాలని రాహుల్‌కు సూచించారు. ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు.దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏంటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న మరోసారి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని ఎక్స్‌లో పోస్టు చేశారు. మీడియా, దేశ యువత సమక్షంలో ఈ చర్చ జరగాలని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్ ఓటమి పాలైందని వ్యాఖ్యానించారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా.. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు.వీధుల్లో జనాన్ని సమీకరించి ఆందోళనలు కొనసాగిస్తే బీజేపీ కార్యకర్తలు తగిన సమాధానం చెబుతారని షా హెచ్చరించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌ను పదేపదే తిరస్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని పిలిచామని కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని అమిత్ షా డిమాండ్ చేశారు. ఆ వివరాలు తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు ఉందని వ్యాఖ్యానించారు.

మోదీ దేశద్రోహి.. ఐదు నిమిషాల్లో నిరూపిస్తా

అని నిరూపించగలనని తేల్చిచెప్పారు. ఈ మేరకు బుధవారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. "మోదీజీ.. అదానీకి చెందిన ఎన్డీటీవీ వేదికపైనే మనం చర్చిద్దాం రండి. వేదిక మీదే, తీర్పు ఇచ్చేవారు కూడా మీవాళ్లే. అదానీ అయినా సరే, మోహన్ భాగవత్ అయినా సరే. నరేంద్ర మోదీ ఒక దేశద్రోహి అని కేవలం 5 నిమిషాల్లోనే నిరూపిస్తా" అని రాహుల్ స్పష్టంచేశారు. మోదీకి రాహుల్ సవాలు విసిరిన నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఓట్ల దొంగతనంపై దేశం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానమిచ్చేందుకు ప్రధానమంత్రి స్వయంగా ముందుకు రావాలని అన్నారు. మోదీ ఇప్పటిదాకా ఒక్కసారి కూడా బహిరంగంగా విలేకరుల సమావేశం నిర్వహించలేదని తప్పుపట్టారు. మోదీ ఇకనైనా ముందుకు రావాలని, ప్రశ్నలను ఎదుర్కోవాలని ఖర్గే చెప్పారు. ఓట్ల దొంగతనానికి ఎందుకు పాల్పడ్డారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, రాహుల్ గాంధీ చేసిన పోస్టుపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీవ్రంగా స్పందించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్న రాహుల్ గాంధీ బాధ్యతగా మాట్లాడడం నేర్చుకోవాలని హితవు పలికారు. చర్చ కోసం వేదికను ఎంచుకోవాలని ప్రధానమంత్రిని రాహుల్ కోరుతున్నారని, అయితే అలాంటి చర్చకు పార్లమెంట్ అందుబాటులో ఉందని గుర్తుచేశారు. సోషల్ మీడియాలో సవాళ్లు విసురుతున్నప్పుడు చూపిస్తున్న ఉత్సాహాన్ని పార్లమెంట్‌లో చర్చ విషయంలో ఎందుకు చూపించడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్షాల ఆరోపణలపై ప్రభుత్వం స్పందిస్తున్నప్పుడు రాహుల్ గాంధీ, ఆయన పార్టీ సహచరులు పార్లమెంట్ నుండి వాకౌట్ చేసిన సందర్భాలు చాలా ఉన్నాయని తెలిపారు.

"సాయన్న పేరులోనే సాయముందిరా!".. పార్టీ సన్నాహక గీతం పంచుకున్న విజయసాయిరెడ్డి

తన భావజాలాన్ని, లక్ష్యాలను ప్రతిబింబించేలా రూపొందించిన ఒక సన్నాహక గీతాన్ని గురువారం సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. "సాయన్న పేరులోనే సాయముందిరా.. విజయసాయిరెడ్డి అన్న అడుగులోనే విజయముందిరా!" అంటూ సాగే ఈ గీతం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీ పేరును నవంబర్ 11న ప్రకటించనున్నట్లు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ ప్రకటనకు కొద్దిరోజుల ముందే ఈ పాటను విడుదల చేయడం ద్వారా, ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. తన అనుచరుల్లో, కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకే ఈ గీతాన్ని విడుదల చేసినట్లు తెలుస్తోంది.ఒకప్పుడు వైసీపీలో నంబర్ 2గా, అత్యంత కీలక నేతగా చక్రం తిప్పిన విజయసాయిరెడ్డి ప్రస్థానం అనూహ్య మలుపులు తిరిగింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరఫున లోక్‌సభకు పోటీ చేసి ఓటమి పాలైన నాటి నుంచి ఆయన పార్టీ కార్యక్రమాలకు, నాయకత్వానికి క్రమంగా దూరం జరుగుతూ వచ్చారు. ఈ పరిణామాల మధ్య పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆయన, ఆ తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్రమైన ఆరోపణలు చేసి సంచలనం సృష్టించారు.వైసీపీతో బంధం తెంచుకున్న తర్వాత ఆయన ఏదైనా జాతీయ పార్టీలో చేరతారని లేదా మరో ప్రాంతీయ పార్టీలో కీలక పాత్ర పోషిస్తారని విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే, ఆ ఊహాగానాలన్నింటికీ తెరదించుతూ, ఆయన సొంతంగానే రాజకీయ శక్తిగా ఎదిగేందుకు నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఇప్పుడు కొత్త పార్టీ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు.

ఓయూ బోధనేతర సిబ్బంది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

హెల్త్ కేర్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లతో నిరసన తెలుపుతున్న నాన్ టీచింగ్, టెక్నికల్, టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ సిబ్బంది సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో తనకు, తన కుటుంబానికి ఉన్న విడదీయరాని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాను ఇదే వర్సిటీలో ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేసి ప్రజా జీవితంలోకి వచ్చానని, తండ్రి ఇక్కడే ప్రొఫెసర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందారని తెలిపారు. సమాజ నిర్మాణానికి అవసరమైన శాస్త్రవేత్తలు, న్యాయవాదులు, మేధావులు, రాజకీయ నాయకులను తీర్చిదిద్దిన ఒక గొప్ప విద్యా కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సరైన వేతనాలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ సౌకర్యం లేకపోవడం వర్సిటీ పరిపాలన వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పదేపదే తీర్పులు ఇస్తున్నా, వర్సిటీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు.25, 30 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్న టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయకపోవడం దారుణమన్నారు. ఇతర యూనివర్సిటీల్లో వర్తింపజేస్తున్న ప్రయోజనాలను ఓయూలో ఎందుకు అమలు చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. వర్సిటీ ఖాతాల జప్తు పేరుతో ఏటా ఉద్యోగులకు రావాల్సిన రూ. 1500 ఇంక్రిమెంట్‌ను రద్దు చేసి, పిఎఫ్ పేరుతో వారి ఆర్థిక హక్కులను కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2001 నుంచి 2004 మధ్య నియమితులైన వారికి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని, 2004 తర్వాతి వారికి సీపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడా లేని విధంగా ప్రవేశపెట్టిన ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను రూ. 10 వేల నుంచి రూ. 30 వేలకు పెంచాలని, అన్ని విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న అంతర్గత పదోన్నతులు, నోటిఫికేషన్లను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఓయూ పూర్వ విద్యార్థిగా, ఓయూ లా కాలేజీ మాజీ అలూమ్ని ప్రెసిడెంట్‌గా వర్సిటీ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని ఆయన పేర్కొన్నారు.

'ఇదే రాష్ట్రంలో మళ్ళీ ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ జరుగుతాయి'

కూటమి అధికారంలోకి వచ్చిందని, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. గురువారం, నవంబర్ 5వ తేదీ గన్నవరం జడ్పీ హైస్కూల్లో పరిషత్ ఎన్నికల ఓటు హక్కు వినియోగించుకున్న వల్లభనేని వంశీ 'సాక్షి'తో మాట్లాడారు. 'ప్రభుత్వం పై ప్రజలు కోపంగా ఉన్నారు చంద్రబాబుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితాలు తేడాగా వస్తాయనే భయం పట్టుకుంది. అందుకే నామినేషన్లు వేయనివ్వలేదు. నామినేషన్లు వేసినవాటిని రిజెక్ట్ చేశారు. డిస్ క్వాలిఫై చేశారు. బూత్ ఏజెంట్లను బయటికి పంపించి .. రిగ్గింగ్ చేసుకున్నారు. ఈ ఎన్నికలు ఎలా జరిగియో చంద్రబాబుకు తెలియదా? అని ప్రశ్నించారు. సర్వసంఘ పరిత్యాగిని.. నేను పొద్దున్నే రెండు ఇడ్లీలు తింటాను అంటాడు. చేసింది మాత్రం ఏమీ లేదు. ప్రజలెవరూ తమకు ఇవి చేయండని చంద్రబాబు, పవన్ ఇంటి కెళ్లి అడగలేదు .ప్రజల వద్దకు చంద్రబాబే వెళ్లి మరీ హామీలు ఇచ్చారు. సంపద సృష్టిస్తా...మా దగ్గర ఒక విద్య ఉంది.. మనసు ఉంటే మార్గం ఉంటుంది... సంపద సృష్టించి అందరికీ పంచుతాం అన్నారు. ముప్ఫై నెలల పాలనలో ప్రజల కిచ్చిన వాగ్దావీలేవీ నెరవేర్చ లేదు. చంద్రబాబు రాజకీయ జీవితం చివరి దశలో ఉంది. ఎవరికైనా అధికారం శాశ్వతం కాదు. ఎవరైనా ఐదు సంవత్సరాలు టెంపరరీ కస్టోడియన్ మాత్రమే. రాజులు లేరు ...రాచరికాలు లేవు ..శాశ్వత వ్యవస్థ అనేదే లేదు. ప్రజలు తెలివైన వారు. .ఏ టైమ్ కి ఎలా రియాక్ట్ అవ్వాలో వాళ్లకు తెలుసు. సరైన సమయంలో సరైన నిర్ణయం ప్రజలు కచ్చితంగా తీసుకుంటారు'అని స్పష్టం చేశారు.

రాప్తాడు బాధితురాలికి శస్త్రచికిత్స విజయవంతం

రాప్తాడు ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. బాధితురాలికి వైద్యులు అందిస్తున్న చికిత్స సత్ఫలితాలను ఇస్తోందని, ఆమె ఆరోగ్య పరిస్థితిలో ఆశాజనకమైన మార్పులు కనిపిస్తున్నాయని తెలిపారు.ముఖ్యంగా బాలిక కుడి భుజానికి నిర్వహించిన శస్త్రచికిత్స విజయవంతం కావడం ఉపశమనం కలిగించే విషయమని పేర్కొన్నారు. ప్రస్తుతం బాధితురాలు మంచం నుంచి లేచి కుర్చీలో కూర్చునే స్థితికి వచ్చిందని.. నిలబడేందుకు, నడిచేందుకూ ఆసక్తి చూపిస్తున్నారని వెల్లడించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరిన బాధితురాలు క్రమంగా కోలుకుంటుండటంతో కుటుంబ సభ్యుల్లోనూ ఆశలు చిగురిస్తున్నాయి. వైద్యుల పర్యవేక్షణలో ఆమెకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు నిరంతరం అందుతున్నాయి.ప్రస్తుతం బాధితురాలు శ్వాసక్రియ, రక్త ప్రసరణ సాధారణ స్థితిలోనే ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు. మరోవైపు బాధితురాలు నోటి ద్వారా ఆహారం తీసుకోవడం కూడా ప్రారంభించారని తెలిపారు. ఇది ఆమె కోలుకునే ప్రక్రియలో సానుకూల పరిణామంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఐవీ ద్వారా అవసరమైన మందులు అందించడంతోపాటు నొప్పి నివారణ చికిత్సను కూడా వైద్యులు కొనసాగిస్తున్నారు.

ఇందిరమ్మ ఇంటిలో రేవంత్ రెడ్డి దీపావళి వేడుక

ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వాములు కానున్నారు.కాగా, రాష్ట్రంలో అధికార ప్రతిపక్షాల మధ్య రాజకీయం రంజుగా సాగుతున్న వేళ రేవంత్ సర్కార్ దీపావళి వేడుకలను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో జరుపుకోవాలని నిర్ణయించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. నిజానికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం అమలైన తీరును, తమ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పోలుస్తూ అధికార పార్టీ నేతలు పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాల్లో మేము ఓట్లు అడగమని అలాగే బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్న గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగాలని హస్తం పార్టీ ట్రిగ్గర్ చేస్తోంది. ఇటీవల రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. సవాళ్లు ప్రతి సవాళ్లు కొనసాగుతున్న ఈ స్కీమ్ విషయంలో ప్రభుత్వం ఏకంగా లబ్ధిదారులతో పండగ జరుపుకోవాలని నిర్ణయించడం వెనుక పేదలకు ఇండ్ల విషయంలో గత బీఆర్ఎస్ వైఫల్యాన్ని ఎత్తిచూపేలా రేవంత్ సర్కార్ మాస్టర్ ప్లాన్ చేస్తోందనే చర్చ జరుగుతోందితెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నవంబరు 7, 8, 9 తేదీల్లో కొడంగల్‌లో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో సీఎం వివిధ ం కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రూ.9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. రూ.46.08 కోట్లతో నిర్మించిన 10 ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 7వ తేదీన హకీంపేటలో మెగా రైతుమేళా, ఇండస్ట్రీయల్ ఎక్స్‌పోను ప్రారంభించనున్నారు. రైతుమేళాలో ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సీఎం ముఖాముఖి నిర్వహించనున్నారు.పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. నవంబరు 8వ తేదీన స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నారు. రూ.5,060 కోట్లతో కొత్వాల్‌గూడ - నాచారం రేడియల్ రోడ్డు -2కు శంకుస్థాపన చేయనున్నారు. రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.1,410 కోట్లతో 223 బీటీ రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సంబంధించిన పనులకు శ్రీకారం చుట్టనున్నారు.రూ.118.80 కోట్లతో ఏర్పాటు చేసే 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. పోలీస్ స్టేషన్లు, ఆస్పత్రులు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 9వ తేదీన హకీంపేటలో భారీ రైతు బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. రైతు సభకు 10 జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో తన మూడు రోజుల పర్యటనలో అభివృద్ధి పనులు, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబెట్టాలనేదే తమ ప్రయత్నమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని.. ఇందుకు యాదవ సోదరుల సహకారం ఉండాలని కోరారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి గోల్కొండ కోట ఒకనాటి గొల్లకొండ అని ప్రస్తావించారు. యాదవ సోదరుల సహకారంతోనే హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారిని యాదవ సోదరులు ఆదరించి అక్కున చేర్చుకున్నారని చెప్పుకొచ్చారు. గతంలో ఏ ముఖ్యమంత్రి సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించాలనే ఆలోచన చేయలేదని పేర్కొన్నారు.సదర్ సమ్మేళనం నిర్వహణకు తమ ప్రభుత్వంలో రూ.5 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణలో తాము కులగణన చేసి చూపించామని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం కల్పించామని వెల్లడించారు. అనిల్ కుమార్ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడిగా, నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించామని తెలిపారు.

మున్సిపల్ ఫలితాలను మించిన విజయం సాధించాలి

పరిషత్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. బుధవారం మూడు పార్టీల ముఖ్య నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. స్థానిక స్థాయిలో ఏవైనా అభిప్రాయ భేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి, కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు, సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మనం ప్రజలకు అండగా నిలిస్తే వారూ మనకు తోడుంటారని పేర్కొన్నారు.మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా నేడు పరిషత్ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. మొత్తం 7,770 ఎంపీటీసీ, 582 జెడ్పీటీసీ స్థానాలకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ నేత పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎంత మాత్రం తగ్గకూడదని కూటమి నేతలు, కేడర్‌కు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గురువారం ఉదయం ఎన్డీఏ ముఖ్య నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాంగులు తదితరులు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని వారికి దిశానిర్దేశం చేశారు. పరిషత్ ఎన్నికల్లో పోలింగ్ సజావుగా జరిగేలా సహకరించాలని కూటమి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగాలని ఆకాంక్షించారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియను అడ్డుకునేలా ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని వారికి సూచించారు. గొడ్డలి పార్టీ ఏమైనా అక్రమాలకు పాల్పడితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఓ వేళ ఘర్షణలు చోటు చేసుకుంటే సంయమనం పాటించాలని కూటమి కార్యకర్తలకు సీఎం చంద్రబాబు హితవు పలికారు.ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ రోజు ఉదయం 7.00 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగనుంది. మొత్తం 582 జడ్పీటీసీ స్థానాలకు 2,169 మంది, 7,767 ఎంపీటీసీ స్థానాలకు 18,843 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 31,460 పోలింగ్ కేంద్రాల్లో 2.61 కోట్లమంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. మరో వైపు ఇప్పటికే జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చాటిన సంగతి తెలిసిందే. 'నాంది' ఫౌండేషన్ 28 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంపై స్పందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. 28 ఏళ్ల క్రితం తాము ప్రారంభించిన సేవా ప్రయాణం వెనుక ఉన్న అసలైన ఉద్దేశాన్ని ఈ పోస్టు మరోసారి గుర్తు చేసిందని చంద్రబాబు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 'దివంగత డాక్టర్ కె.అంజిరెడ్డితో కలిసి 28 ఏళ్ల క్రితం నాంది ఫౌండేషన్‌ను ప్రారంభించాం. పీ-4 మోడలే సుస్థిరాభివృద్ధికి మూలం' అని చంద్రబాబు వివరించారు. డాక్టర్ అంజిరెడ్డి ఆశయాలను ఆనంద్ మహీంద్ర, మనోజ్‌కుమార్‌తోపాటు ఫౌండేషన్ బృందం సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తుండటం తనకు ఎంతో గర్వ కారణంగా ఉందన్నారు.

లేఖ రాశారు.గతంలో వచ్చిన 'అర్నబ్' తుపాను నష్టం నుంచి రాష్ట్రం పూర్తిగా కోలుకోకముందే తాజాగా 'మురసు' తుపాను మరోసారి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని లేఖలో వివరించారు.ఏపీని వరుస తుపాన్లు తీవ్రంగా దెబ్బతీశాయని.. ఈ విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు లేఖ రాశారు.గతంలో వచ్చిన 'అర్నబ్' తుపాను నష్టం నుంచి రాష్ట్రం పూర్తిగా కోలుకోకముందే తాజాగా 'మురసు' తుపాను మరోసారి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని లేఖలో వివరించారు. వరుస ప్రకృతి విపత్తుల కారణంగా రాష్ట్రంలోని రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా వ్యవసాయ రంగంపై తుపాను ప్రభావం అధికంగా ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఒక తుపాను కారణంగా నష్టపోయిన రాష్ట్రానికి మరో తుపాను రూపంలో ఎదురైన విపత్తు ఆర్థికంగా మరింత భారంగా మారిందని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.మురసు తుపాను కారణంగా రాష్ట్రంలోని ఎనిమిది ప్రభుత్వ శాఖలకు సంబంధించి ప్రాథమికంగా రూ.343.95 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు సీఎం చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. ఈ మొత్తం నష్టంలో దాదాపు 94 శాతం వ్యవసాయ రంగానిదేనని వెల్లడించారు. తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, వ్యవసాయ రంగానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయడంతో పాటు బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని వివరించారు. వరుస తుపాన్లతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించాలని, నష్టాన్ని అంచనా వేసి తక్షణమే ఆర్థిక సహాయం విడుదల చేయాలని అమిత్ షాను సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుంచి అందే సహాయం బాధిత రైతులకు, ప్రజలకు ఉపశమనం కలిగించడంతో పాటు రాష్ట్రంలో పునరుద్ధరణ, సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు దోహదపడుతుందని లేఖలో పేర్కొన్నారు.రేపు జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి పూర్తిస్థాయిలో విజయం సాధించాలని, అన్ని స్థానాలనూ కైవసం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సాధించిన ఘన విజయం స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

కొరియా గ్రామాల్లో ఒడిశా పోలీసుల వేధింపులు.. మంత్రి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం

కొరియా 29 గ్రామాల్లో ఒడిశా అధికారులు, పోలీసుల ఆగడాలు ఎక్కువైపోయాయన్నారు. గిరిజనులపై బెదిరింపులు, దాడులు, కిడ్నాప్‌లకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎన్నికలు వద్దనుకుంటే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలని.. గిరిజనులపై దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు.అమాయక గిరిజనులపై ప్రతాపం చూపిస్తే చూస్తూ ఊరుకోమని మంత్రి హెచ్చరించారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దును భారత్-పాకిస్థాన్ సరిహద్దులా మార్చొద్దన్నారు. గిరిజనుల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును అడ్డుకునే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. కొరియా గ్రామాలపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.పార్వతీపురం మన్యం జిల్లాలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అలజడి సృష్టించారు. బలిజిపేట మండలం చిలకలపల్లిలో తన అనుచరులతో కలసి ఓటేయానికి వెళుతూ హంగామా చేశారు. పోలింగ్ బూత్ దగ్గరకు గుంపుగా వెళుతున్న జోగారావు, అనుచరులను వీడియో తీస్తున్న వ్యక్తిని మాజీ ఎమ్మెల్యే నెట్టివేశారు. జోగారావు తీరుపట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని వివాదాస్పద కొరియా గ్రామాల్లో మరోసారి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎన్నికల వేళ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళుతున్న గిరిజనులను ఒడిశా పోలీసులు అడ్డుకుంటూ, వేధింపులకు గురిచేయడం కలకలం రేపింది. ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కొరియా గ్రామాల్లో పర్యటించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఒడిశా అధికారుల తీరుపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ... కొరియాలోని 29 గ్రామాల్లో ఒడిశా అధికారులు, పోలీసుల ఆగడాలు మితిమీరిపోయాయని విమర్శించారు. గిరిజనులను బెదిరించడం, దాడులు చేయడం, చివరకు కిడ్నాప్‌లకు పాల్పడటం దారుణమన్నారు. "ఎన్నికలు వద్దనుకుంటే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయాలి కానీ, అమాయక గిరిజనులపై ప్రతాపం చూపడం ఏమిటి?" అని ఆమె ప్రశ్నించారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దును భారత్-పాకిస్థాన్ సరిహద్దులా మార్చవద్దని హెచ్చరించారు. గిరిజనుల రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును అడ్డుకునే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు.కొరియా గ్రామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారని, మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని మంత్రి తెలిపారు.ఏపీ సచివాలయంలో బుధవారం తుఫాన్ సహాయక చర్యలపై హోంమంత్రి అనిత సమీక్షా సమావేశం నిర్వహించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో పలు కీలక అంశాలపై హోం మంత్రి దిశానిర్దేశం చేశారుతుఫాన్‌ల ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు త్వరితగతిన సహాయం అందిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో వెంటనే కేంద్ర బృందాలను పంపినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ధన్యవాదాలు తెలిపారు. మురసు తుఫాన్ ముప్పు ఎదుర్కొన్న 7 జిల్లాల్లోని 465 గ్రామాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశామని వెల్లడించారు. భారీ వర్షాలు, వరదల వేళ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.కంట్రోల్ రూమ్‌ల ద్వారా 24 గంటలూ పరిస్థితులను పర్యవేక్షించాలని హోంమంత్రి సూచించారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, రహదారులు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదని హోంమంత్రి అనిత మార్గనిర్దేశం చేశారు.

"చంద్రబాబు హయాంలో ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్‌గా మారిపోయింది"

పాచికల్లా అధికార దుర్వినియోగంతో అపహాస్యం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నాయా? లేక అధికార పార్టీకి అనుకూలంగా నిర్వహిస్తున్న సెలెక్షన్లా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు.సూపర్ సిక్స్, మేనిఫెస్టో పేరుతో 143 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని జగన్ విమర్శించారు. ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. సజావుగా ఎన్నికలు జరిగితే ఓటమి తప్పదనే భయంతోనే దాడులు, రిగ్గింగ్‌కు పాల్పడుతున్నారని మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల్లో చంద్రబాబు ముఠా అరాచకాలకు పాల్పడుతోందని జగన్ ఆరోపించారు. 17 మున్సిపాలిటీల్లో చైర్‌పర్సన్ అభ్యర్థులను కనీసం నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకున్నారని విమర్శించారు. నామినేషన్లు దాఖలు చేసినప్పటికీ స్క్రూటినీ పేరుతో తిరస్కరించారని ఆరోపించారు. నామినేషన్ల దశలోనే ఏకంగా 22 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పోటీ లేకుండా చేశారని పేర్కొన్నారు.కలెక్టర్లు, డీఐజీలు, ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలతో పాటు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కూడా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని జగన్ ఆరోపించారు. వీరంతా మాఫియా ముఠాలుగా ఏర్పడి ఎన్నికల వ్యవస్థను తమ గుప్పిట్లోకి తీసుకున్నారని విమర్శించారు.ఎన్నికల్లో అక్రమాలను అడ్డుకోవాల్సిన రిఫరీగా వ్యవహరించాల్సిన రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సైతం చంద్రబాబుకు పూర్తిగా తొత్తుగా మారిపోయిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే దేశంలో ఎన్నికల సంస్కరణలు ఎంత అవసరమో స్పష్టంగా అర్థమవుతోందని వైఎస్ జగన్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ప్రక్రియపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని శకుని మాయ పాచికల్లా అధికార దుర్వినియోగంతో అపహాస్యం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నాయా? లేక అధికార పార్టీకి అనుకూలంగా నిర్వహిస్తున్న సెలెక్షన్లా? అంటూ ప్రశ్నించారు. ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు.ప్రతి అంశంలోనూ ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్ అన్న పరిస్థితి కనిపిస్తోంది. ఏ వీధి చూసినా, ఏ వార్డు చూసినా, ఏ గ్రామం చూసినా లిక్కర్, గంజాయి విచ్చలవిడిగా దొరుకుతున్నాయి. రాజధాని, మట్టి, ఇసుక, లాటరైట్.. ఏది చూసినా స్కాములే కనిపిస్తున్నాయి."మా హయాంలో సేఫ్ ఆంధ్ర.. ఇప్పుడు సేవ్ ఆంధ్ర"మా పాలనలో సేఫ్ ఆంధ్రప్రదేశ్ అనే పరిస్థితి నుంచి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను కాపాడండి అనే పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా దిగజారిపోయింది."ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న గౌరవాన్ని సౌత్ బీహార్‌తో పోల్చుకునే స్థాయికి తీసుకొచ్చారు"ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్ అంటే ఒక గౌరవం ఉండేది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను సౌత్ బీహార్‌తో పోల్చే పరిస్థితి వచ్చింది. రాష్ట్ర ప్రతిష్ఠను చంద్రబాబు తన స్వార్థం కోసం దిగజార్చారు."జెన్‌జీ ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతెత్తుతున్న కాలంలో రిగ్గింగ్, సైక్లింగ్ ఎలా చేయాలో ట్యూషన్లు పెడుతున్నారు"ప్రపంచవ్యాప్తంగా జెన్‌జీ ప్రజాస్వామ్య హక్కుల కోసం గొంతెత్తుతున్న సమయంలో.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రిగ్గింగ్ ఎలా చేయాలి, సైక్లింగ్ ఎలా చేయాలి, ప్రజాస్వామ్యాన్ని ఎలా ఖూనీ చేయాలి అనే ట్యూషన్లు పెట్టి నేర్పిస్తున్న పరిస్థితి వచ్చింది.

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి? మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడిగినా 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియదా అని నిలదీశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ప్రధాని మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు.ఆర్ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్లపై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు.'ఆర్ఆర్ ట్యాక్స్' అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. అయితే చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారన్న కేటీఆర్ ఆరోపణపై స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు ఈ కథనంలో ప్రస్తావించలేదు. ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్‌లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. తనకంటే చిన్నవాడైన అమిత్ షాకు రాంచందర్‌రావు కాళ్లకు నమస్కరించడమేంటని ప్రశ్నించారు.

RNI : APTEL/25/A0108
మహా న్యూస్
www.mahinewsindia.com
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక

పరిగి బస్టాండ్ లో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు ఘనంగా...



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ పరిగి బస్టాండ్ లో ఏర్పాటు చేసిన గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కుడుముల రజిత వెంకటేష్ ,పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు, పరిగి పట్టణ అధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి ,మండల అధ్యక్షులు వెంకట రాములు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది మరియు స్థానికులు అందరూ కలిసి పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పరిగి పట్టణంలో మత సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

పరిగి బస్టాండ్ సమీపంలో న్యూ నేషనల్ సైకిల్ స్టోర్ ప్రారంభోత్సవం!



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి పట్టణంలో బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేయబడిన న్యూ నేషనల్ సైకిల్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ రోజు ఘనంగా జరిగింది. 16వ వార్డుకు సంబంధించిన కాంగ్రెస్ యువనాయకులు ఇమ్రాన్ ఈ నూతన సైకిల్ స్టోర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కుడుముల రజిత వెంకటేష్ పిఏసిఎస్ చైర్మన్ శ్రీ సిద్ధాంతి పార్థసారథి పంతులు ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ గారికి చైర్ పర్సన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మండల అధ్యక్షులు వెంకట రాములు జిల్లా నాయకులు గనిబై ఫయాజ్ , రాజు వంశీ , ఇంతియాజ్ ఎన్ఎస్యూఐ సెక్రెటరీ గణేష్, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పరిగి పట్టణంలో ఆర్ఓ ప్లాంట్ - స్పేర్ పార్ట్స్ షాప్ ప్రారంభోత్సవం



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి పట్టణంలో ఈరోజు ఏర్పాటు చేయబడిన ఆర్ఓ ప్లాంట్ , స్పేర్ పార్ట్స్ షాప్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ , పి.ఎస్.ఎస్.సి చైర్మన్ సిద్ధాంతి పంతులు కలిసి రిబ్బన్ కట్ చేసి షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మండల అధ్యక్షులు వెంకట రాములు , స్టేట్ సెక్రెటరీ గణేష్ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇంటితో సొంతింటి కల సాకారం

- చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): నిరుపేదలకు సొంత ఇంటి నిర్మాణం కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉపయోగపడుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ అన్నారు ఈ రోజు 9వ వార్డులో మాల యాదమ్మకు చెందిన నూతన ఇంటి గృహప్రవేశంలో పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషితో పరిగిలో 3000 కు పైగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు పేద మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్న ఈ ప్రభుత్వ పథకం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయుబ్, కౌన్సిలర్లు చంద్రయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్రాములు ఇతర ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్ డిపోలో ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు.....



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): పరిగి ఆర్టీసీ బస్ డిపోలో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యుబ్,17వ వార్డ్ అఖిల శ్రీనివాస్, 5వ వార్డ్ అక్బర్, 11వ వార్డ్ అజాజ్, 2వ వార్డ్ ఆరిఫ్ పటేల్ మరియు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పరిగి పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు పాల్గొని భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. మతసామరస్యం, సోదరభావం, ఐకమత్యం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి!

జిల్లా కలెక్టర్లకు సిఎస్ ఆదేశాలు



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): జిల్లా కలెక్టర్లు మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, తద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం, ప్రభుత్వ ప్రతిష్ట మరింత పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పిలుపునిచ్చారు. విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణం, భూసేకరణ తదితర శాఖలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, కలెక్టర్లు జిల్లాల్లోని విద్యాసంస్థలు, ఆసుపత్రులు, గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో కలెక్టర్లు అద్భుతంగా పనిచేస్తున్నారని



అభినందించారు. ఇటీవల తుఫాను ప్రభావంతో చోటుచేసుకున్న ప్రమాద సమయంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ సకాలంలో స్పందించి ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని రక్షించిన తీరును ప్రత్యేకంగా అభినందించారు.

తాగునీటి సమస్య తలెత్తకూడదు

ఎల్‌నినో నేపథ్యంలో ఏర్పడిన ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని 565 మండలాల్లో ఆవాసాల వారీగా నీటి ఎద్దడి పరిస్థితులను అంచనా వేసి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు పూర్తిగా తగ్గిన నేపథ్యంలో సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, నిజామాబాద్ జిల్లాల్లో తాగునీటి ఎద్దడి

తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.120 కోట్లు కేటాయించిందని తెలిపారు. ప్రతి జిల్లాలో కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ వారానికోసారి లేదా పక్షం రోజులకు ఒకసారి సమావేశమై జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినట్లు గుర్తు చేశారు. గత సంవత్సరాలతో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా వీబీ-జీ రామ్ జీ పథకం కింద ప్రస్తుతం రోజుకు రికార్డు స్థాయిలో 5.38 లక్షల పనిదినాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. 2024లో రోజుకు 27,100, 2025లో 29,100 పనిదినాలు కల్పించగా, ప్రస్తుతం రోజుకు 5,38,215 పనిదినాలు కల్పిస్తున్నట్లు వివరించారు. 2027 మార్చి నెలాఖరుకు 11 కోట్ల పనిదినాలు కల్పించాలనే లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి ఆవాసంలోనూ ఉపాధి పనులు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. నీటిపారుదల, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, పశు సంవర్ధక, వ్యవసాయ శాఖల సమన్వయంతో వీబీ-జీ రామ్ జీ పనులను చేపట్టాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను చేపట్టాలని నిర్ణయించినట్లు పేర్కొంటూ, అన్ని పనులను వచ్చే జూన్ మాసాంతంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో పశుగ్రాసం లభ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పశుగ్రాసం పెంపకానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. జలసిరి పథకం కింద ఫామ్ పాండ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు.

చేయూత పింఛన్ల దరఖాస్తుల పరిశీలన త్వరగా పూర్తి చేయాలి

రాష్ట్రంలో చేయూత పథకం కింద వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులకు సంబంధించి మొత్తం 5.9 లక్షల దరఖాస్తులు అందాయని, వీటిలో 38 వేల దరఖాస్తులు మినహా మిగిలిన అన్నింటి పరిశీలన పూర్తయిందని ప్రధాన కార్యదర్శి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలనను నవంబర్ రెండో వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతలుగా మంజూరు చేసిన 3.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హైదరాబాద్ పరిధిలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఒక బస్తా సిమెంట్ ధరను రూ.230గా నిర్ణయించినందున, లబ్ధిదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకునేలా చూడాలని సూచించారు. అదేవిధంగా, గనుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మన ఇసుక వాహనం' ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుకను అందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పథకాలు, ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, రవాణా శాఖ కార్యదర్శి ఇలంబర్తి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ దివ్య, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతమ్, వివిధ శాఖలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లా నుండి అదనపు కలెక్టర్ వెంకటాచారి, విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘని, మిషన్ బాగీ రత తీఫుజు, ముక్రం బాబా,అడిషనల్ డి ఆర్ డి ఎ సత్తయ్య, జడ్ పి సి ఇ ఓ సుధీర్. తదితరులు ఉన్నారు.

రుసుంపల్లి గ్రామానికి బస్సు ని యధావిధిగా నడపాలి

- డాక్టర్ వెన్న ఈశ్వరప్ప




ప్రత్యేక ఏర్పాట్లు చేసి, ఫలితాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు స్క్రీన్‌లు, సమాచార పత్రాలు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల వద్ద తగినంత మంది పోలీసు సిబ్బందిని నియమించామని, నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని, ఫలితాల అనంతరం కూడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రవి మనోహరాచారి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ జనార్దన్, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

‘మధ్యంతర’ భంగపాటు!



తానెంచుకున్న ప్రజాస్వామ్య పథంనుంచి పక్కకు జరిగేది లేదని, నియంత పోకడలకు ఇక్కడ తావు లేదని అమెరికా ముక్తకంఠంతో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సందేశంపంపింది. ఏ మధ్యంతరమైనా అధ్యక్షుడికి చేదు అనుభవాన్నే మిగులుస్తుంది. కానీ ఈసారి ఉత్తర, దక్షిణాలూ... తూర్పు, పడమరలనే తేడా లేదు. అన్నిచోట్లా రిపబ్లికన్లకు ఎదురు గాలే. చాన్నాళ్ల తర్వాత సెనేట్, ప్రతినిధుల సభలు రెండూ డెమాక్రాట్ల ఆధిపత్యంలోకి వచ్చేశాయి. ఈ భంగపాటు గురించి సర్వేలు నాలుగైదు నెలలుగా జోస్యం చెబుతూనే ఉన్నాయి. కానీ ఈ స్థాయిలో రిపబ్లికన్‌లు తుడిచిపెట్టుకుపోతారని ఎవరూ ఊహించలేకపోయారు. ఎప్పుడూ ఆ పార్టీకే ఆధిక్యత ఉండే కాన్సాస్, అయోవా, టెక్సాస్, ఒహాయో, మెయిన్, నార్త్ కరోలినా, సౌత్ కరోలినా సెనేట్ స్థానాలు డెమోక్రాట్ల ఒళ్లో వాలాయి. కాన్సాస్‌లో 1932 తర్వాత ఒక డెమాక్రాట్ సెనేట్ స్థానాన్ని గెల్చుకోవటం ఇదే తొలిసారి. సౌత్ కరోలినా వందేళ్ల చరిత్రలో తొలిసారి ఆ పార్టీ సెనేట్ స్థానాన్నిదక్కించుకుంది. టెక్సాస్ సెనెటర్‌గా డెమాక్రాట్ గెలవటం 38 ఏళ్లలో ఇది తొలిసారి. జార్జియా, మిషిగన్‌లలో సైతం ఈసారి డెమోక్రాట్లు నువ్వా నేనా అన్న రీతిలో పోటీపడి గెల్చుకున్నారు. నాలుగు స్థానాలున్న అయోవాలో మూడు ఆ పార్టీ ఖాతాలోనే పడ్డాయి. టెక్సాస్‌లో సెనేట్ స్థానంతోపాటు ప్రతినిధుల సభ స్థానం కూడా డెమాక్రాట్ల కైవస మయ్యాయి. రిపబ్లికన్లకు పట్టుండే మిషిగన్‌లో తొలిసారి అబ్దుల్ సయీద్ అనే ముస్లిం విజయం సాధించటమైనా... మిన్నెసోటాలో మొట్టమొదటిసారి మూలవాసీ పెగ్గీ ఫానగాన్ అనే అమెరికన్ మహిళ సెనెటర్ కావటమైనా అసాధారణం. మధ్యంతర పోరులో ట్రంప్‌కు భంగపాటు కలగటం ఇది రెండోసారి. తొలి ఏలుబడిలో 2018 ఎన్నికల్లోనూ ఇదే జరిగింది. కానీ అప్పట్లో ప్రతినిధుల సభలో ఎదురుదెబ్బ తగిలినా, సెనేట్‌లో రిపబ్లికన్లు ఆధిక్యత సాధించారు. ఇప్పుడు రెండుచోట్లా దీనావస్థలో పడ్డారు. ఇదంతా స్వయంకృతం. ఆయన సైనిక దుస్సాహసాలు అమెరికాను కుంగదీశాయి. ఇరాన్ యుద్ధంతో ఇంధనం రేట్లు ఆకాశాన్నంటాయి. నిత్యావసరాల ధరలూ అంతే. వెనిజులా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యనూ కిడ్నాప్ చేయించారు. వారిపై బూటకపు కేసులు పెట్టి విచారణ తతంగాన్ని నడుపుతున్నారు. అక్కడి ముడిచమురును ఏకపక్షంగా స్వాధీనం చేసుకోవడానికి రంగం సిద్ధం చేశారు. రాష్ట్రాల హక్కుల్ని హరించటం, పౌరస్వేచ్ఛకు ప్రతిబంధకాలు కల్పించటం, జాతి విద్వేషాలు రెచ్చగొట్టడం మెజారిటీ అమెరికన్లు మెచ్చలేదు. ప్రపంచ దేశాల్ని సుంకాలతో బెదిరించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు చేయడం పౌరులకు మింగుడుపడలేదు. అధ్యక్షుడిగా తనకు పరిమితులుంటాయన్న స్పృహ ఆయనకు ఏనాడూ లేదు. అధ్యక్ష పీఠాన్ని అధిరోహించినవారు పాత యూరోపియన్ పాలకుల మాదిరినియంతలు కారాదన్న సంకల్పంతో అమెరికన్ ప్రజాస్వామ్య నిర్మాతలు తగిన నిరోధక వ్యవస్థల్ని ఏర్పాటుచేశారు. అయితే ట్రంప్ వచ్చాక అవన్నీ చతికిలబడినట్టు కనబడేసరికి అందరూ భయపడ్డారు. కానీ సరైన సమయంలో అవి శక్తిమంతంగా పనిచేశాయి. 'వాటర్‌గేట్' కుంభకోణం అప్పట్లో ఆగ్రహావేశాలు రగిల్చిన స్థాయిలోనే ట్రంప్ కుటుంబ అవినీతి పోకడలు కూడా పౌరుల్లో ఏవగింపు తీసుకొచ్చాయి. టెక్సాస్‌నుంచి ఒహాయో వరకూ... మెయిన్ నుంచి సౌత్ కరోలినా వరకూ ఓటర్లు తమ తీర్పు ద్వారా విస్పష్టంగా ట్రంప్‌ను శిక్షించారు. కానీ వెంటనే అమెరికాలో మారేదేమీ ఉండదు. అర్థరహిత యుద్ధాలను కొనసాగించ టానికి, ఎప్పటిలాగే అయోమయ విదేశాంగ విధానాన్ని పాటించటానికి ఆయనకుఅడ్డంకులుండవు. ఆంతరంగిక వ్యవహారాలవరకూ ఆయన ఈ రెండేళ్లూ లేమ్ డక్ (శక్తిరహిత) అధ్యక్షుడిగా మిగిలిపోతారు. వైట్‌హౌస్‌పై ఉభయ సభలూ గట్టి నిఘా వేస్తాయి. 'అభిశంసన' భూతం ఆయన్ను వెంటాడుతుంది. అయితే ఈ గెలుపు బలుపు అనుకుంటే డెమాక్రాట్లు దెబ్బతింటారు. ఎన్నికల సరళి చూస్తే ఇప్పటికీ గ్రామాల్లోనూ,ఓ మాదిరి పట్టణాల్లోనూ ట్రంప్ హవా తగ్గలేదు. చిన్నా చితకా పనులు చేసుకునేవారూ, కార్మికులూ ఇంకా ఆయన వెన్నంటే ఉన్నారు. డెమాక్రాట్లు ఈ వర్గాల ఆదరాభిమానాల్ని పొందటానికి వచ్చే రెండేళ్లూ కృషి చేయకపోతే ఈ గెలుపు కెరటం నిలబడదు.

ఎన్నారై వేషాలకు చెక్!



విదేశాల్లో కొలువనీ, లక్షల్లో జీతమనీ, అక్కడ కులాసా జీవితమనీ కబుర్లు చెప్పి పెళ్లాడి తీరా అక్కడికెళ్లాక నరకం చూపించేవారికి, అక్కడి కోర్టుల్లో సులభంగా విడాకులు తీసుకునేవారికి సర్వోన్నత న్యాయస్థానం ఝలక్ ఇచ్చింది. అలాంటి విడాకులు ఇక్కడ చెల్లుబాటుకావనీ, ఆ ప్రాతిపదికన చేసుకునే మారు వివాహం బహుభార్యత్వం కింద నేరమే అవుతుందనీ మంగళవారం జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ శ్రీచంద్రశేఖర్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి వైద్యుడొకరు అక్కడి న్యాయస్థానం మంజూరు చేసిన విడాకుల ఆధారంగా రెండో పెళ్లి చేసుకున్న ఉదంతంలో ఈ తీర్పు వెలువడింది. పెళ్లి చేసుకుని ఎన్నో కలలతో విదేశాలకెళ్లే యువతులు సమస్యలు ఎదుర్కొనటం అంతకుముందూ ఉండొచ్చుగానీ... 90వ దశకంలో సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధి చెందాక ఈ మాదిరి కేసుల సంఖ్య పెరుగుతోంది. ఎన్నోవిధాల వాకబుచేసి, కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకుని చేసే పెళ్లిళ్లు సైతం ఏవేవో కారణాలతో పెటాకులవుతున్నాయి. ఊహించని ఈ పరిణామాలతో మధ్యతరగతి తల్లిదండ్రులుబెంగటిల్లి ఏం చేయాలో తోచక అవస్థలు పడుతున్నారు. మధ్యవర్తుల ద్వారానో, స్వయంగానో పరిష్కరిద్దామంటే దేశంకాని దేశంలో ఉండే అల్లుళ్లు ఫోన్‌కు కూడా దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నారు. వెళ్లటం దుర్లభమై, వెళ్లినా ఫలితం ఉంటుందన్న ఆశ కూడా లేక అలాంటివారు కుమిలిపోతున్నారు. ఈ బాపతు యువకుల్లో రకరకాలవారుంటారు. విమానం ఎక్కేవరకూ ఒకలా ఉండి, అటుతర్వాత అదనపు కట్నం ఆశించో, ఇతరే తరమైన ఆలోచనలతోనో ఆడపిల్లల్ని చిత్రహింసలపాలు చేస్తున్నారు. మరికొందరుపెళ్లి చేసుకుని, ముచ్చట్లన్నీ తీర్చుకుని మళ్లీ వచ్చి తీసుకెళ్తామంటూ కథలు చెప్పి మాయమవుతున్నారు. ఇలాంటి ఉదంతాల్లో వస్తున్న ఫిర్యాదుల సంఖ్య అంతకంతకు పెరగటంతో కేంద్ర ప్రభుత్వం 2018లోనే భారతీయ శిక్షాస్మృతిలో అవసరమైన నిబంధ నలు చేర్చాలని నిర్ణయించింది. రెండేళ్లక్రితం క్రిమినల్ చట్టాల స్థానంలో కొత్త చట్టాలొచ్చాయి. కానీ సివిల్ ప్రొసీజర్ కోడ్ (సీపీసీ) మాత్రం యథాతథంగా కొనసాగుతోంది.

అందులోని సెక్షన్ 13 విదేశీ న్యాయస్థానాల ద్వారా పొందే విడాకులు ఇక్కడ చెల్లుబాటు కావని చాలా స్పష్టంగా చెప్పింది. ఆ తీర్పుల ఆధారంగా మరో పెళ్లి చేసుకుంటే భారతీయ చట్టాల దృష్టిలో అది చెల్లుబాటుకాదని ఆ నిబంధన చెబుతోంది. అలాంటివారిపై బహుభార్యత్వం కింద భారతీయ శిక్షాస్మృతిలోని 494 కింద కేసు నమోదు చేయొచ్చని ఆ నిబంధన అంటున్నది. ఇప్పుడు సుప్రీంకోర్టు దాన్నే మరోసారి చెప్పింది. ఈ దేశంలో పెళ్లాడి, ఇక్కడ కొంతకాలం గడిపి వెళ్లేవారెవరైనా ఇక్కడి చట్టాల ఆధారంగా ఫ్యామిలీ కోర్టుల్లో మాత్రమే పిటిషన్లు దాఖలుచేసి విడాకులు పొందాలని వివరించింది. సత్తెనపల్లివాసి అతి తెలివికి పోయాడు. భార్య కాన్పు కోసం భారత్ తిరిగిరావటాన్ని ఆసరా చేసుకుని శాశ్వతంగా ఆమెను వదిలించుకునే ఎత్తుగడ పన్నాడు. దాంపత్యజీవితంలో పొరపొచ్చాలు వచ్చాయి గనుక విడాకులిప్పించాలంటూ నర్సరావుపేట కోర్టులో వేసిన పిటిషన్ తోసిపుచ్చడంతో హైకోర్టును ఆశ్రయించాడు. అక్కడా తనకు అనుకూలంగా తీర్పు రాకపోవటంతో బ్రిటన్ పౌరసత్వం వచ్చేవరకూ ఆగి అక్కడికేంబ్రిడ్జి కౌంటీ కోర్టులో విడాకులు పొందాడు. చాలామంది ఎన్నారైలు చేసే పని ఇదే. కానీ హిందూ వివాహ చట్ట నిబంధనల ప్రకారం వివాహమాడినవారు వేరే దేశాల కోర్టుల్లో విడాకులు పొందినా చెల్లుబాటుకాదని గతంలోనూ కోర్టులు చెప్పాయి. విదేశీ యులకు వెసులుబాటిచ్చే ఐపీసీలోని సెక్షన్ 4 వర్తించబోదని కూడా స్పష్టంచేశాయి. ఇలాంటి కేసుల్లో అనుసరించదగిన నియమాలను 1991లోనే సుప్రీంకోర్టు నిర్ధారించింది. కానీ ఏదో వంకన దీర్ఘకాలం వ్యాజ్యం కొనసాగిస్తూ అత్తింటివారిని ఆర్థికంగా దెబ్బతీస్తే, విసుగుచెంది రాజీ మార్గానికొస్తారని, సులభంగా వదిలించుకోవచ్చని చాలామంది భావిస్తున్నారు. గత దశాబ్దకాలంలో ఈ మాదిరి ఎన్నారై విడాకుల కేసులు 35 శాతం మేర పెరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. వాటిల్లో న్యాయస్థానాల పరిధి ప్రశ్నార్థకమైన కేసులే 60 శాతం పైగా ఉన్నాయి. ఇలాంటి వంచకుల ఆటకట్టించే క్రమంలో తాజా సుప్రీంకోర్టు తీర్పు ఒక ముందడుగు.

టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

పెండింగ్‌లో ఉన్న బ్యాంకు రుణాల మంజూరు, నిధుల విడుదలపై ప్రత్యేక దృష్టి

2,493 మంది లబ్ధిదారుల రుణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

విద్యుత్, పాఠశాలలు, ఇతర మౌలిక వసతుల పనులు వేగవంతం

ప్రతి పది రోజులకు ఒకసారి పనుల పురోగతిపై సమీక్ష



కర్నూలు, నవంబర్ 06: (మహి న్యూస్): టిడ్కో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి, లబ్ధిదారులకు ఇళ్లను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న బ్యాంకు రుణాల మంజూరు, నిధుల విడుదల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో టిడ్కో గృహ పథకం కింద కేటగిరీ-2, కేటగిరీ-3లో మొత్తం 6,112 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో 3,619 మందికి బ్యాంకు రుణాలు విడుదల కాగా, మరో 2,493 మందికి రుణాల మంజూరు, విడుదల ప్రక్రియ పెండింగ్‌లో ఉంది. పాక్షికంగా రుణాలు పొందిన లబ్ధిదారులకు మిగిలిన నిధులను కూడా త్వరగా విడుదల చేయాలని బ్యాంకు అధికారులకు సూచించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తులను మరోసారి పరిశీలించి, లోపాలను సరిచేసి తిరిగి సమర్పించాలని ఆదేశించారు. టిడ్కో గృహ సముదాయాల్లో విద్యుత్ సౌకర్యాలు, పాఠశాల భవనాలు, ఇతర మౌలిక వసతుల పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని తెలిపారు. పనులకు సంబంధించిన కొలతల పుస్తకాల రికార్డులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి పది రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించి పనుల పురోగతి, పెండింగ్ సమస్యలను పరిశీలించాలని కలెక్టర్ నిర్ణయించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, టిడ్కో ఎస్ఈ ఆదినారాయణ, ఈఈ రవికుమార్ గుప్తా, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ-వ్యర్థాల తగ్గింపుపై అవగాహన కార్యక్రమాలు

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించిన కాలుష్య నియంత్రణ మండలి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు

1.5 మెట్రిక్ టన్నుల ఈ-వ్యర్థాల సేకరణ

అధీకృత రీసైక్లర్లకు వ్యర్థాలను పంపించాలని పరిశ్రమలకు సూచన



కర్నూలు, నవంబర్ 6: (మహి న్యూస్):: బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు--2026లో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, కర్నూలు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ-వ్యర్థాల తగ్గింపుపై కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కర్నూలు ఎస్ఏపీ క్యాంప్‌లోని కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల కలిగే పర్యావరణ నష్టాలు, వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు సభ్యుడు రాయపాటి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుమల రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని వివిధ పరిశ్రమలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎలక్ట్రానిక్ పరికరాలను మరమ్మతు చేసి తిరిగి వినియోగించాలని, పనికిరాని పరికరాలను అధీకృత రీసైక్లర్లు, డిస్మాంట్లర్లకు మాత్రమే అప్పగించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మొత్తం 1.5 మెట్రిక్ టన్నుల ఈ-వ్యర్థాలను సేకరించారు. వాటిని అధీకృత రీసైక్లర్లు, డిస్మాంట్లర్లకు పంపించాలని పరిశ్రమలకు ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సాధారణ చెత్తతో కలిపి పారవేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజారోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని పర్యావరణ ఇంజనీర్ తెలిపారు. ఈ-వ్యర్థాల తగ్గింపుపై విద్యార్థులు, పరిశ్రమల ప్రతినిధులు, వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.





ప్యారా లీగల్ వాలంటీర్ల ఎంపిక

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక

ఎంపికైన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టపరమైన శిక్షణ

గ్రామస్థాయిలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించనున్న వాలంటీర్లు

ప్రజలకు, న్యాయ సేవాధికార సంస్థకు వారధిగా సేవలు



కర్నూలు, నవంబర్ 6: (మహి న్యూస్):: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ప్యారా లీగల్ వాలంటీర్ల ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, లీగల్ ఎయిడ్ సభ్యుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టపరమైన శిక్షణ అందించనున్నట్లు అధికారులు తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లు తమ గ్రామాల్లో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు, వారి చట్టపరమైన సమస్యలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొన్నారు. ప్యారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు మధ్య వారధిగా పనిచేస్తారని తెలిపారు.



అంకాళమ్మ వారికి విశేష పూజలు

శ్రీశైలం, మహి న్యూస్, నవంబర్ 6 : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి శుక్రవారం ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకృతురాలైనా కర్ణభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఓట్ల లెక్కింపులో పారదర్శకత పాటించాలి

కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభం

ఉదయం 10.30 గంటలలోపు మొదటి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలి

స్ట్రాంగ్ రూమ్ తెరిచే ప్రక్రియను పూర్తిగా వీడియోగ్రఫీ చేయాలి

కర్నూలు, నవంబర్ 06: (మహి న్యూస్): జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకత, ఎన్నికల నిబంధనల అమలుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై స్పెషల్ ఆఫీసర్లు, రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వో)లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ తెరిచే సమయంలో రాజకీయ పార్టీల అభ్యర్థులు లేదా వారి కౌంటింగ్ ఏజెంట్లకు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలో సీల్ తొలగింపు, బ్యాలెట్ బాక్సుల తరలింపు ప్రక్రియను పూర్తిగా వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభించి, ఉదయం 10.30 గంటలలోపు మొదటి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని



అధికారి డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై స్పెషల్ ఆఫీసర్లు, రిటర్నింగ్ అధికారులు (ఆర్వోలు), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్వో)లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ తెరిచే సమయంలో రాజకీయ పార్టీల అభ్యర్థులు లేదా వారి కౌంటింగ్ ఏజెంట్లకు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలో సీల్ తొలగింపు, బ్యాలెట్ బాక్సుల తరలింపు ప్రక్రియను పూర్తిగా వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభించి, ఉదయం 10.30 గంటలలోపు మొదటి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని ఆదేశించారు. ఉదయం 7 నుంచి 7.30 గంటల మధ్య కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. చెల్లుబాటు అయ్యే, చెల్లని ఓట్ల గుర్తింపుపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించాలని, ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నమూనా ఓట్ల వివరాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. సందేహాస్పద బ్యాలెట్ పత్రాల విషయంలో రిటర్నింగ్ అధికారి సూచనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రౌండ్‌లో అభ్యర్థుల వారీగా వచ్చిన ఓట్లను ఖచ్చితంగా లెక్కించి, ఎక్సెల్‌లో నమోదు చేసి ప్రింట్లు తీసుకోవాలని సూచించారు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, ఇంటర్నెట్ సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది మొబైల్ ఫోన్లను కౌంటింగ్ హాల్‌లోకి అనుమతించకూడదని, తాగునీరు, భోజనం, టాయిలెట్లు, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రారంభమైన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రక్రియను నిలిపివేయకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు తమ బాధ్యతలను అప్రమత్తంగా నిర్వహించాలని, కౌంటింగ్, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్లు, ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కులు, రక్షణపై అవగాహన సదస్సు

మహిళలకు చట్టపరంగా కల్పించిన హక్కులు, రక్షణలపై అవగాహన

గృహహింస, వరకట్న వేధింపులపై చట్టాల వివరణ

కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి: వక్తలు

కర్నూలు, నవంబర్ 6: (మహి న్యూస్): మహిళల హక్కులు, రక్షణ, లింగ సమానత్వం, ప్రాథమిక హక్కులపై కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, లా కాలేజీ, విద్యాశాఖ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, మహిళా పోలీసులు, పోలీసు సిబ్బంది, లా కాలేజీ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ, గృహహింస నిరోధక చట్టం--2005 ద్వారా మహిళలకు శారీరక, మానసిక, ఆర్థిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.



వరకట్న నిషేధ చట్టం--1961 ప్రకారం కట్నం తీసుకోవడం, ఇవ్వడం నేరమని, వరకట్న వేధింపులకు కఠిన శిక్షలు ఉన్నాయని వివరించారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్



మాట్లాడుతూ, కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం--2013 మహిళలకు రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ప్రజా వినియోగ సేవలకు సంబంధించిన పది రకాల వివాదాలను కోటి రూపాయల పరిధి వరకు కోర్టు ఫీజు, ఇతర ఖర్చులు లేకుండా శాశ్వత లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని వివరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణమ్మ మాట్లాడుతూ, గృహహింసకు గురైన మహిళలు తమ మండలంలోని సీడీపీఓలను సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం లీగల్ కౌన్సిలర్లు, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది సహకారం అందిస్తున్నారని తెలిపారు. లీగల్ ఎయిడ్ సభ్యుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్య, ఉద్యోగ రంగాల్లో బాలికలకు, మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ



సమానులేనని, ఆర్టికల్ 15(3) మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ప్రత్యేక నిబంధనలకు అవకాశం కల్పిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం--2013పై రూపొందించిన గోడపత్రికలను న్యాయమూర్తి ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, నారాయణమ్మ, డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, మహిళా పోలీసులు, లీగల్ టీం సభ్యులు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, లా కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ కౌంటింగ్‌కు 1,875 మంది పోలీసులతో పటిష్ట భద్రత

కర్నూలు జిల్లావ్యాప్తంగా ఆరు కేంద్రాల్లో నవంబర్ 7న ఓట్ల లెక్కింపు

ఇద్దరు అదనపు ఎస్పీల పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు

సీసీ కెమెరాలతో నిరంతర నిఘా

144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు

విజయోత్సవ ర్యాలీలు, సభలు, బాణసంచా, డప్పులపై నిషేధం

కర్నూలు, నవంబర్ 6: (మహి న్యూస్): కర్నూలు జిల్లాలో నవంబర్ 7న జరగనున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.

జిల్లావ్యాప్తంగా ఆరు కేంద్రాల్లో కౌంటింగ్ నిర్వహించనున్నారు. అవి:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బి-క్యాంప్, కర్నూలు.
సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల, బి-క్యాంప్, కర్నూలు.
ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఆదోని.
ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎమ్మిగనూరు.
ఆలూరులోని ప్రభుత్వ బాలుర పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పత్తికొండ.

1,875 మంది పోలీసులతో బందోబస్తు

ఇద్దరు అదనపు ఎస్పీల పర్యవేక్షణలో నలుగురు డీఎస్పీలు, 40 మంది సీఐలు, 60 మంది ఎస్ఐలు, 297 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 774 మంది కానిస్టేబుళ్లు, 90 మంది మహిళా



పోలీసులు, 130 మంది ట్రైనీ పోలీసులు, 240 మంది హోంగార్డులతో పాటు ఏపీఎస్పీ బలగాలు, ప్రత్యేక పోలీసు బృందాలను కలిపి మొత్తం 1,875 మందిని బందోబస్తు విధుల్లో నియమించినట్లు ఎస్పీ తెలిపారు.

సీసీ కెమెరాలతో నిఘా

స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద ఆధునిక సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటాయని, గుంపులుగా చేరడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విజయోత్సవాలపై నిషేధం

ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, సభలు నిర్వహించడానికి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. బాణసంచా కాల్చడం, పెద్ద శబ్దాలతో డప్పులు వాయించడంపైనా నిషేధం విధించినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కౌంటింగ్ ఏజెంట్లు, మీడియా ప్రతినిధులు పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ కౌంటింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలి

కౌంటింగ్ కేంద్రాల్లో ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేయాలి

ఎన్నికల సంఘం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

బ్యాలెట్ బాక్సుల తరలింపు నుంచి ఫలితాల ప్రకటన వరకు అప్రమత్తంగా ఉండాలి

అధికారులకు కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశాలు



నంద్యాల, నవంబర్ 6: (మహి న్యూస్): నంద్యాల జిల్లాలో నవంబర్ 7న నిర్వహించనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కౌంటింగ్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కౌంటింగ్‌లో ఎలాంటి పొరపాట్లు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల నిఘా నిరంతరం కొనసాగించాలని ఆదేశించారు. అభ్యర్థులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించాలని స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్‌ను నిబంధనల ప్రకారం పరిశీలించి, చెల్లుబాటు అయ్యే ఓట్లు, చెల్లని ఓట్లను వేరు చేయాలని తెలిపారు. రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు వివరాలను రికార్డుల్లో నమోదు చేసి, ఫలితాలను ధ్రువీకరించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అనవసర జనసమూహాలు గుమిగూడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌంటింగ్ పూర్తయిన వెంటనే ఫలితాలను అధికారికంగా ప్రకటించే ప్రక్రియలో జాప్యం జరగకుండా చూడాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించి తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

'ఒకే దేశం - ఒకే ఎన్నిక'పై యువత అభిప్రాయాలు

రాయలసీమ యూనివర్సిటీలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్

దేశ అభివృద్ధిపై యువతతో చర్చలు

జిల్లా నుంచి ముగ్గురిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జనవరి 12న జాతీయ యువజన ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం



కర్నూలు, నవంబర్ 6: (మహి న్యూస్): యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి, దేశ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చల్లో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు రాయలసీమ యూనివర్సిటీలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి హాజరైన యువతీ యువకులు 'ఒకే దేశం - - ఒకే ఎన్నిక' అంశంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విజయకుమార్ రాజు మాట్లాడుతూ, యువత తమ ఆలోచనలు, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేందుకు యూత్ పార్లమెంట్ మంచి వేదికగా నిలుస్తుందని తెలిపారు. దేశ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై యువత నిర్మాణాత్మక చర్చల్లో పాల్గొనాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ స్పెషల్ బెటాలియన్ డీఎస్పీ మహబూబ్ బాషా మాట్లాడుతూ, యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ప్రజాస్వామ్యం, పాలన, దేశ భవిష్యత్తుపై యువత తమ అభిప్రాయాలను ధైర్యంగా వెల్లడించాలని పిలుపునిచ్చారు. మై భారత్ జిల్లా యువజన అధికారి టి. ఐజయ్య మాట్లాడుతూ, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్ కేంద్రం, కర్నూలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి జిల్లా నుంచి ప్రతిభ కనబరిచిన ముగ్గురిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి జనవరి 12న జరిగే జాతీయ యువజన ఉత్సవాలు--



వికసిత్ భారత్ యంగ్ డైలాగ్ 2027లో ఆంధ్రప్రదేశ్ తరఫున పాల్గొనే అవకాశం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పాల్గొన్న యువతీ యువకులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం యువతలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడిందని ఐజయ్య తెలిపారు.

కంపు బాబోయ్.. కంపు!

డ్రైనేజీ కాలువల్లో నిలిచిన మురుగునీరు.. దుర్వాసనతో ప్రజల అవస్థలు



కడప జిల్లా/సిద్ధవటం, మహి న్యూస్ నవంబర్ 6 : సిద్ధవటం మండలం వెలుగుపల్లి గ్రామంలో డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిలిచిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. కంపు భరించలేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువలను పంచాయతీ అధికారులు శుభ్రం చేయకపోవడంతో దోమల బెడద పెరిగి, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మురుసు తుఫాన్ ప్రభావంతో వాతావరణం ముసురుగా ఉండటంతో పాటు దోమలు విపరీతంగా పెరిగాయని ప్రజలు చెబుతున్నారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల లార్వా ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని గ్రామస్తులు వాపోతున్నారు.



పారిశుద్ధ్యంపై పట్టేదీ?

గ్రామంలో డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయాల్సిన పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా కాలువలను శుభ్రం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. వ్యాధులు ప్రబలిన తర్వాత స్పందించకుండా, ముందుగానే పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

శీతల గంగమ్మకు ప్రత్యేక పూజలు

ఆలయ అర్చకులు రంగమ్మ



కడప జిల్లా/సిద్ధవటం, మహి న్యూస్ నవంబర్, 6: కడప చెన్నై జాతీయ రహదారి సమీపాన మండలంలోని మాధవరం, 1 పార్వతీపురం గ్రామంలో వెలిసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా ఆలయ పూజారి రంగమ్మ మాట్లాడుతూ అమ్మవారి మూలవిరాట్ విగ్రహానికి వేకువ జామునే జలాభిషేకం, కుంకుమార్చన, పంచామృత అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు ధరించామన్నారు రాత్రికి అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కడప జడ్పీ చైర్మన్‌గా రాజేష్ రెడ్డి.. ఇక లాంఛనమేనా!

జడ్పీ పీఠంపై బీజేపీ నేతకు సానుకూల సంకేతాలు?



కడప జిల్లా/జమ్మలమడుగు మహి న్యూస్ నవంబర్ 06: కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవిపై జిల్లాలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో జిల్లా పరిషత్ పీఠాన్ని ఎవరు అధిరోహించనున్నారనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో శుక్రవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డితో కలిసి జమ్మలమడుగు మండల జడ్పీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన చదిపిరాళ్ల రాజేష్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌లను కలిశారు. ఈ భేటీ అనంతరం రాజేష్ రెడ్డికి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి దక్కే అవకాశాలపై పార్టీ వర్గాల్లో చర్చ జోరందుకుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు రాజేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయి తినిపించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో జడ్పీ చైర్మన్ పదవిపై ఆయనకు సానుకూల సంకేతాలు అందాయనే ప్రచారం సాగుతోంది. జమ్మలమడుగు మండలం నుంచి జిల్లా పరిషత్ పీఠం వరకు రాజేష్ రెడ్డి రాజకీయ ప్రస్థానం మరో కీలక మలుపు తిరగనుందా? అన్న ప్రశ్న జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అయితే, జడ్పీ చైర్మన్ పదవిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. రాజేష్ రెడ్డి ఎంపిక ఖరారవుతుందా? లేక మరొకరికి అవకాశం దక్కుతుందా? అన్నది వేచి చూడాల్సిందే. కడప జిల్లా జడ్పీ చైర్మన్‌గా రాజేష్ రెడ్డి బాధ్యతలు చేపట్టడం ఇక లాంఛనమేనా? రాజకీయ వర్గాలు అధికారిక ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

స్టూడెంట్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ముగ్గురు విద్యార్థుల ఎంపిక


– జిల్లా కో ఆర్డినేటర్ చిట్టి బాబు.



జమ్మలమడుగు మహి న్యూస్ నవంబర్ 6 : స్టూడెంట్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ముగ్గురు విద్యార్థుల ఎంపికైనట్లు జిల్లా కో ఆర్డినేటర్ మరియు మైలవరం మండల మండల విద్యాశాఖాధికారి చిట్టిబాబు పేర్కొన్నారు. నవంబర్ 26న నిర్వహించనున్న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని 'స్టూడెంట్ లెజిస్లేటివ్ అసెంబ్లీ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు పిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారుల ఉత్తర్వుల మేరకు పాఠశాల, మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలైన ఆరు మండలాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.జిల్లా కోఆర్డినేటర్ బత్తిని చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పీఆర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.ఎస్.జె. శశికళ అధ్యక్షత వహించగా, జమ్మలమడుగు మండల విద్యాశాఖ అధికారి మోహన్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాంగం ప్రాముఖ్యత, ప్రజాస్వామ్య విలువలు, పౌరుల హక్కులు, బాధ్యతలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించగా ఈ పోటీల్లో ఎర్రగుంట్ల మండలం రాజీవనం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని హుమేరా, జమ్మలమడుగు జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఆసిఫా, ఎర్రగుంట్ల జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని మహిమ విజేతలుగా నిలిచారని విద్యార్థుల్లో రాజ్యాంగంపై అవగాహన, ప్రజాస్వామ్య స్ఫూర్తి పెంపొందించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమని మండల విద్యాశాఖాధికారి మోహనరమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవగుడి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, మైలవరం సోషల్ అసిస్టెంట్ బాబాసాహెబ్, దొమ్మర నంద్యాల జడ్పీ ఉన్నత పాఠశాల సోషల్ అసిస్టెంట్ హరి మధుసూదన్ రావు సీఆర్పీ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

జమ్మలమడుగు పాలిటెక్నిక్ కళాశాలలో నేడు ఓట్ల లెక్కింపు

ఐదు స్థానిక సంస్థల ఎన్నికలకు కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు.



జమ్మలమడుగు మహిన్యూస్ నవంబర్ 6.జిల్లా పరిధిలో జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. పెద్దముడియం మండల జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలతో పాటు మైలవరం మండల జెడ్పీటీసీ స్థానానికి సంబంధించిన ఓట్ల లెక్కింపు ఇక్కడ చేపట్టనున్నారు. అదేవిధంగా ప్రొద్దుటూరు మండలం తల్లమాపురం ఎంపీటీసీ స్థానం, దువ్వూరు మండల ఎంపీటీసీ స్థానానికి సంబంధించిన ఓట్ల లెక్కింపునకు కూడా ఇదే కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

చాపాడులో కమ్యూనిటీ మధ్యవర్తిత్వంపై న్యాయ విజ్ఞాన సదస్సు

గ్రామస్థాయిలోనే వివాదాల పరిష్కారానికి కమ్యూనిటీ మధ్యవర్తిత్వం శిక్షణ పొందిన మధ్యవర్తులకు ధ్రువపత్రాల పంపిణీ

కడప, మహి న్యూస్, నవంబర్ 6:: చాపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో కమ్యూనిటీ మధ్యవర్తిత్వంపై ప్రజలకు అవగాహన కల్పించే న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ,



అమరావతి ఆదేశాల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. రామ గోపాల్ సూచనల మేరకు సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ప్రజలకు న్యాయ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో గ్రామస్థాయిలో కమ్యూనిటీ మధ్యవర్తులను నియమించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల మధ్య తలెత్తే చిన్న చిన్న వివాదాలు, కుటుంబ సమస్యలు, భూ సంబంధిత వివాదాలు, ఆస్తి తగాదాలు, ఇతర సామాజిక సమస్యలను పరస్పర చర్చలు, అవగాహన, సయోధ్య ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చని వివరించారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వం ద్వారా న్యాయస్థానాలను ఆశ్రయించకుండానే స్థానిక స్థాయిలో వివాదాలను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. దీనివల్ల సమయం, డబ్బు ఆదా కావడంతో పాటు ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, సామాజిక ఐక్యత పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శాశ్వత లోక్ అదాలత్, జాతీయ లోక్ అదాలత్, ఎల్.ఎస్.యు.సి., ఎల్.ఎస్.యు.యం. తదితర న్యాయ సేవల గురించి వివరించారు. న్యాయ సేవల సహాయవాణి 15100 నంబరుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఏవైనా న్యాయపరమైన సమస్యలు ఎదురైతే మైదుకూరు మండల న్యాయ సేవా సమితి లేదా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. శిక్షణ పొందిన



కమ్యూనిటీ మధ్యవర్తులు బి. రామకృష్ణ రెడ్డి, ఎం. ఓబులారెడ్డి, జి. శేషయ్యలకు సర్టిఫికెట్లను కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, మైదుకూరు న్యాయస్థాన న్యాయాధికారి షేక్ బాబాజాన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు ఎ. సుబ్రహ్మణ్యం, ఉమాదేవి, చాపాడు మండల రెవెన్యూ అధికారి పి. రామకుమారి, డిప్యూటీ తహశీల్దార్ ఎన్.ఎల్.వి. కృష్ణారావు, ఆర్.ఐ. పి. శంకర్ రెడ్డి, ఏ.ఎస్.ఐ. బాలయ్య, న్యాయ సహాయ రక్షణ న్యాయవాది చంద్రకాంతమ్మ, పి. మనోహర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి.. సర్వం సిద్ధం

మదనపల్లి, మహి న్యూస్, నవంబర్ 6 : జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి మూడు రెవెన్యూ డివిజన్లలో కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మదనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని మదనపల్లి, నిమ్మనపల్లి, రామసముద్రం, తంబళ్లపల్లి, పెద్దమండెం, ములకల చెరువు, పిటిఎం, బీ.కొత్తకోట, కురబలకోట, పుంగనూరు, చౌడేపల్లి మండలాలకు సంబంధించి... మదనపల్లి లోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాయచోటి రెవెన్యూ డివిజన్ పరిధిలోని చిన్నమండెం, గాలివీడు, సంబేపల్లి మండలాలకు సంబంధించి మాసాపేట లోని పాత ఎస్పీ బంగ్లా నందు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పీలేరు, కలకడ, కలికిరి, కె.వి పల్లి, సదుం, సోమల, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాలకు సంబంధించి పీలేరులోని సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్లోని కౌంటింగ్ కేంద్రాలలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పర్యవేక్షణలో అత్యంత భద్రతతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

డివిజన్ వారిగా కౌంటింగ్ హాల్స్, కౌంటింగ్ కు కేటాయించిన అధికారులు, సిబ్బంది వివరాలు

1. మదనపల్లి 299
2. రాయచోటి 217
3. పీలేరు 123

కౌంటింగ్ హాల్స్:

1. మదనపల్లి – 11
2. రాయచోటి – 03
3. పీలేరు – 08

కౌంటింగ్ స్టాఫ్ ఫర్ టేబుల్

1. కౌంటింగ్ సూపర్వైజర్ -1
2. కౌంటింగ్ అసిస్టెంట్ -2
3. వీడియో గ్రాఫర్ -1

ఎన్నికల ముఖ్య వివరాలు..

జిల్లాలో మొత్తం మండలాలు: 25
ఎన్నికలు జరిగిన మండలాలు: 22
జిల్లాలో జెడ్పిటిసి స్థానాలు: 25 ఉండగా... 22 జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరిగాయి
ఎంపిటిసి స్థానాలు: 321 కాగా... 147 స్థానాలకు ఎన్నికలు జరిగాయి
మొత్తం పోలింగ్ కేంద్రాలు: 1002
మొత్తం ఓటర్లు: 8,28,651
జెడ్పిటిసి అభ్యర్థులు: 91
ఎంపిటిసి అభ్యర్థులు: 386
మొత్తం అభ్యర్థులు: 477



ఈనెల 5న పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ పెట్టెలను కట్టుదిట్టమైన భద్రత మధ్య ఆయా కేంద్రాలకు తరలించి, స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచడం జరిగింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు సజావుగా పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

న్యాయాధికారుల ఆరోగ్య భరోసా పథకం పోస్టర్ ఆవిష్కరణ





కడప మహి న్యూస్ నవంబర్ 6: జ్యుడీషియల్ అధికారుల ఆరోగ్య భరోసా పథకం (జోహా) పై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రామ గోపాల్ ఆవిష్కరించారు. శుక్రవారం జిల్లా కోర్టులోని తన ఛాంబర్‌లో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా న్యాయాధికారుల ఆరోగ్య భద్రత, వైద్య సదుపాయాలు, సంక్షేమం కోసం అమలు చేస్తున్న జ్యుడీషియల్ అధికారుల ఆరోగ్య భరోసా పథకం (జోహా) లక్ష్యాలు, ప్రయోజనాలను వివరించారు. న్యాయాధికారుల ఆరోగ్య పరిరక్షణకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రోద్దీన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి యుగంధర్, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

తలసేమియా, సికిల్ సెల్ వ్యాధుల గుర్తింపునకు ప్రత్యేక పరీక్షలు

బాలికలు, మహిళలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు.. విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు



కడప మహి న్యూస్ నవంబర్ 6: వైఎస్సార్ కడప జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధుల గుర్తింపు, నివారణకు చేపట్టనున్న ప్రత్యేక పరీక్షల నిర్వహణకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారం కోరుతూ ప్రత్యేక బృందం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్‌ను కలిసింది. బెంగళూరులోని సెయింట్ జాన్స్ వైద్య కళాశాల, ఆసుపత్రి జీవరసాయన శాస్త్ర విభాగం ఆచార్యురాలు డాక్టర్ అనిత దేవనాథ్, కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి స్త్రీ వైద్య విభాగాధిపతి డాక్టర్ నీలిమ ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో సమావేశమయ్యారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు బాలికలు, ప్రసవ వయస్సు మహిళల్లో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధుల గుర్తింపునకు పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన శాఖాపరమైన సహకారం, సమన్వయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయి వైద్య సిబ్బందికి శిక్షణ అందించడం, ప్రజల్లో వ్యాధులపై అవగాహన కల్పించడం, ప్రత్యేక బృందంతో సమన్వయం చేసుకుంటూ పూర్తి సహకారం అందిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్ తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమం జిల్లా ప్రణాళిక అధికారి డాక్టర్ మొహమ్మద్ తాహా, మాతా శిశు ఆరోగ్య విభాగం పర్యవేక్షణ అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రత్యేక బృంద సభ్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బియ్యం ధరలను నియంత్రించి ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన బియ్యం అందించాలి



మదనపల్లి, మహి న్యూస్, నవంబర్ 6: బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో వాటిని నియంత్రించి, వినియోగదారులకు సరసమైన ధరలకు నాణ్యమైన బియ్యం అందించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలను వ్యాపారులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సూచించారు. శుక్రవారం సాయంత్రం మదనపల్లి కలెక్టరేట్‌లోని దృశ్యశ్రవణ సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, పెద్దమొత్తంలో బియ్యం విక్రయించే వ్యాపారులు, చిల్లర వ్యాపారులు, ప్రైవేటు బియ్యం మిల్లర్లతో సంయుక్త కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ.. బియ్యం ధరల పెరుగుదల సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోందని, ముఖ్యంగా వినియోగదారుల ధరల సూచికలో బియ్యానికి గణనీయమైన ప్రాధాన్యత ఉన్నందున ధరల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. 2026 జనవరి నుంచి అక్టోబర్ వరకు సాధారణ రకం బియ్యం ధర కిలోకు రూ.43.30 నుంచి రూ.60.60కు, సన్న బియ్యం రూ.52.20 నుంచి రూ.72.70కు, అత్యంత నాణ్యమైన బియ్యం రూ.58.98 నుంచి రూ.80.89కు పెరిగినట్లు వివరించారు. ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యం అందించేందుకు ప్రభుత్వం ధరణి సన్న బియ్యం కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద కేఎన్ఎం రకం బియ్యాన్ని కిలో రూ.50కు, బీపీటీ రకం బియ్యాన్ని కిలో రూ.49కు రైతు బజార్లలో ప్రత్యేక విక్రయ కేంద్రాల ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన, పెరుగుతున్న అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రాలు, పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీల పరిధిలో కూడా ధరణి బియ్యం విక్రయ కేంద్రాలను విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

వివిధ రకాల బియ్యానికి నిర్ణయించిన విక్రయ ధరలు

బియ్యం ధరలను నియంత్రించేందుకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో బియ్యం మిల్లర్లు, పెద్దమొత్తంలో విక్రయించే వ్యాపారులు, చిల్లర వ్యాపారులతో చర్చించి వివిధ రకాల బియ్యానికి కిలోకు నిర్ణయించిన గరిష్ఠ చిల్లర విక్రయ ధరలు ఇలా ఉన్నాయి.

1. బీపీటీ-3291 (సోనా) -- రూ.66
2. బీపీటీ-5204 (సాంబా) -- రూ.66
3. కేఎన్ఎం -- రూ.66
4. హెచ్ఎంటీ -- రూ.76
5. ఆర్ఎన్ఆర్ -- రూ.76
6. జై శ్రీరామ్ -- రూ.82
7. ఎంటీయూ సాధారణ రకాలు -- రూ.47

నిర్ణయించిన ధరలను వ్యాపారులు, బియ్యం మిల్లర్లు తప్పనిసరిగా పాటించాలని సంయుక్త కలెక్టర్ స్పష్టం చేశారు. ఒకే రకమైన బియ్యాన్ని వేర్వేరు పేర్లతో విక్రయిస్తూ అధిక ధరలు వసూలు చేయరాదని, పేరుప్రతిష్ఠల విలువ పేరుతో అదనపు ధరలు విధించడానికి అనుమతి లేదని తెలిపారు. నిర్ణయించిన ధరలకు ఒక నెలపాటు విక్రయాలు చేపట్టి, ధరల నియంత్రణకు ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. వినియోగదారులు, రైతులు, వ్యాపారులు, బియ్యం మిల్లర్ల ప్రయోజనాలను సమతుల్యంగా పరిగణనలోకి తీసుకుంటూ బియ్యం ధరలను స్థిరీకరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖ అధికారులు మార్కెట్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, పెద్దమొత్తంలో బియ్యం విక్రయించే వ్యాపారులు, చిల్లర వ్యాపారులు, ప్రైవేటు బియ్యం మిల్లర్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPA DIST, A.P
PRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com